భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

20, సెప్టెంబర్ 2025, శనివారం | భారత్ సమాచార్

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కళ్యాణ్ నాయక్ నియామకం

భారత్ సమాచార్.నెట్, సూర్యాపేట: బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాదావత్ కళ్యాణ్ నాయక్ ఇటీవల నియమితులయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో గిరిజన మోర్చా సీనియర్ నాయకులు అభినందించారు. అనంతరం ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో గిరిజన సంక్షేమం, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలాజీ నాయక్, భూక్య ఫుల్ సింగ్ నాయక్, దావత్ సంతోష్ నాయక్, ధరావత్ రవి నాయక్, రవి నాయక్, సుబ్రహ్మణ్యం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని కథనాలు

బండరామారం ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

© 2025 Bharath Samachar